తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

మంగళవారం 15-04-2025
పేజీ :-20

## చిలుకూరు బాలాజీని దర్శించుకున్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని చిలుకూర్ బాలాజీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్నం మహేందర్ రెడ్డి కి ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్య రంగరాజన్ సాదరంగా ఆహ్వానం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మహేందర్రెడ్డి తెలిపారు.

## వరి.. మేతగా మారి





నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పంటకు నీరందక పశువులకు “వరి” మేతగా మారింది.మండే ఎండలతో భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు వట్టిపోతున్నాయి.కొద్ది రోజుల్లోనే పంట చేతికి వస్తుందన్న ఆశ నిరాశగానే మిగులుతుంది.అప్పుచేసి బోర్లు తవ్విస్తున్న,చుక్కనీరు పడడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎండుతున్న పంటను చూసి కన్నీరు పెడుతున్నారు.మండల పరిధి తుక్కరాం తాండకు చెందిన హలవత్ హనుమంత్ నాయక్ ఎకరా 20 గుంటల్లో వరి సాగు చేశాడు.సరైన సమయానికి బోరు నీరందక పంట ఎండిపోయింది.అప్పు చేసి కొత్తగా బోరు బావులు తవ్వించిన నీళ్లు పడకపోగా,ఆర్థికంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు.

## పట్టపగలే కొండాపూర్ పారిశ్రామిక వాడలోకి గుండ్లు రాళ్లు రెప్పలు తో రవాణా చేస్తున్నారు..

టిప్పర్ లారీలో గుండ్లు రాళ్లు రప్పలే ఉన్నాయా లేక వాటి కింద మట్టి ఉందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అనే శీర్షికపై స్పందించిన పలువురు గ్రామస్తులు

ప్రజా జ్యోతి ఎఫెక్ట్





2లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్

- రెవెన్యూ ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచిన సీఎం ప్రసంగం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్కి ట్రెసా కృతజ్ఞతలు
- ప్రభుత్వం మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్త రెవెన్యూ అర్ ఓ అర్ చట్టం-భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ నుండి మండల గిర్దావర్ వరకు రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి వచ్చిన రెవెన్యూ అధికారుల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కొత్త రెవెన్యూ చట్టం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మంచి జరిగితే ప్రభుత్వానిది చెడు జరిగితే రెవెన్యూ అధికారులదిగా ప్రచారం చేసి

5లో

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ధరణి పోర్టల్ తీసుకొచ్చి ప్రజల ముందు రెవెన్యూ అధికారులను దోషులుగా చిత్రీకరించారని పట్టపగలే ఒక మహిళా తహసీల్దార్ ను కాల్చి చంపే భయనక పరిస్థితులు తీసుకొచ్చారని మా ప్రజా ప్రభుత్వ విధానం అదికాదని మేము చేసే పటిష్టమైన చట్టాలను అమలు చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదని వారిని సంపూర్ణంగా నమ్ముతున్నామని ప్రజలకు మంచిగా రెవెన్యూ సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, తెలంగాణ ఉద్యమంలో గురుతర బాధ్యత పోషించిన రెవెన్యూ ఉద్యోగులు తెలంగాణ రైతులకు నాణ్యమైన సేవలు అందించడం పెద్ద కష్టం కాదని సీఎం తెలిపారు.సీఎం ప్రసంగానికి సభ అంత చప్పట్లతో మార్మోగింది. అంతకు ముందు రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ భూభారతి చట్టం పటిష్టంగా అమలు చేయాలని రైతులకు, ప్రజలకు మేలైన, మెరుగైన సేవలు అందించాలని కోరారు.అనంతరం ట్రెసా ప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తహసీల్దార్ల ఎన్నికల బదిలీలు చేయాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు రియాజుద్దీన్, ఉపాధ్యక్షులు కె.నిరంజన్ రావు, సి .ఎల్ .బి శాస్త్రి,ట్రెసా ప్రతినిధులు రమన్ రెడ్డి, కృష్ణయ్య, సుధాకర్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళతాం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధన్యజీవి అని భారత ప్రజలందరూ భారతదేశానికి ఆయన అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 భూ పోరాట గడ్డపై ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరి సింగ్ నాయక్, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కేతరాజు నరసింహ, రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు వట్టి నవనీత,బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్,మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాటి అరుణ, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి,ధూపం నిరంజన్,ఆవుల యాదగిరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ నాయక్,మధు, మంగళపల్లి రవి, వీరేష్, రమేష్ నాయక్, బిచ్చు నాయక్, మంగలి మహేందర్, ఆనంద్, లాలప్ప, సైదుల్, పాండు, మహిళా సమైక్య నాయకురాలు దేవమ్మ, సుజాత, అనసూయ, ప్రియా, అన్నపూర్ణ, నీలా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్, మల్కాపూర్, ముడిమ్యాల, కందవాడ, కమ్మేట, గుండాల, ఇబ్రహీంపల్లి, రావులపల్లి, వివిధ గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి వాళ్ళ హక్కులను తెలుసుకోవాలన్నారు. దేశంలో అన్ని కులాలకు, మతాలకు, స్వేచ్ఛ, స్వాతంత్ర్య అందించిన ఘనత బీఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. అనునిత్యం వివక్షతను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని సూచించారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, కేసారం శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, శేరి రాజు, కరుణాకర్ రెడ్డి, మల్కాపూర్ బక్క రెడ్డి యాది రెడ్డి, బక్క రెడ్డి రవీందర్ రెడ్డి, బక్క రెడ్డి ప్రభాకర్ రెడ్డి, బక్కరెడ్డి యాద రెడ్డి, నవ పేట గోపాల్ రెడ్డి, కుమార్ జిలాని సున్ని గంటి శ్రీకాంత్, సర్దార్ విక్రమ్, బక్క రెడ్డి మల్లారెడ్డి, మల్లు గని నరేందర్ గౌడ్, శివరాజ్ కుమార్, విట్టల్ కురువ దర్శన్ చామంతి నరసింహులు సదుల శంకర్, నరసింహులు గండు రవీందర్ గండు రవీందర్, గండు శేఖర్, గండు కుమార్, గండు అశోక్, దర్గా కృష్ణ, గండు నరేందర్ గండు శ్రీకాంత్ బండ్ల గిరి బైండ్ల మహేష్ బయు కాడి మహేందర్, శ్రీకాంత్, వినోద్ కుమార్, సదుల శంకర్, బైండ్ల చందు, కందవాడ రాయిని శ్యామ్, సాయి రెడ్డి, కృష్ణ గౌడ్, అరుణ్ కుమార్, సంజీవ, మహేందర్, వెంకటేష్, శేఖర్, బాల్ రెడ్డి, రాజు, కన్నా, నర్సింలు,మాణిక్యం, ఇబ్రహీంపల్లి ప్రభాకర్, అడ్వైజర్స్ శ్రీనివాస్, మహేందర్, పెంటయ్య, నరసింహ, సత్యం, దర్శన్ గౌడ్, యాదయ్య, రామరాజు, కిరణ్, జంగయ్య, రాములు, శ్రీకాంత్,భూపాల్, శ్రీనివాస్, నాని, గుండాల బుచ్చిరెడ్డి, రాజు, మొగులయ్య, నరేష్ కుమార్, నర్సింలు, రామస్వామి, రావుల పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పి నాగిరెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డ్ మెంబర్స్ పి హనుమంత్ రెడ్డి, బుద్దనోల కుమార్, బేగరి యాదయ్య, కావలి సత్యనారాయణ, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోటూరి సుదర్శన్ గౌడ్ మాజీ సర్పంచులు బాలయ్య, హనుమంత్ రెడ్డి, బాలరాజు మాజీ ఎంపీటీసీ మోకిలా కిష్టయ్య , ఆయా గ్రామాల ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలంగాణ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ సూరారం ప్రధాన రహదారిలోని డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర మాజీ అధ్యక్షుడు కూన రాఘవేంద్ర గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రితీష్ రావు హాజరై బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత బీజేపీ నేతలకు లేదని, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ ను అవమానించారు. దేశం యావత్ బీజేపీ నేతల తీరును, అహంకారాన్ని, నిరసించాయి. దేశ ప్రజలంతా నిరసనలు వ్యక్తం చేయడం, రాజకీయంగా విమర్శలు రావడంతో బీజేపీ మళ్ళీ అంబేద్కర్ జపం పట్టుకుందని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా మీరు రాజ్యాంగ వ్యవస్థలను, రాజ్యాంగ నిర్మాతను ఏ విధంగా అవహేళన చేస్తున్నారో దేశ ప్రజలంతా చూస్తున్నారు. ఇప్పుడు అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ నేతలు పాలాభిషేకం చేయడం, శుద్ధి చేయడం విడ్డూరంగా ఉంది. ముందు అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పించాలి. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహాలకు శుద్ధి కార్యక్రమం చేయాలని అన్నారు.

# పట్టపగలే కొండాపూర్ పారిశ్రామిక వాడలోకి గుండ్లు రాళ్లు రెప్పలు తో రవాణా చేస్తున్నారు..

**మనోహరాబాద్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రెండో పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడిన పరిశ్రమలకు పట్టపగలే యదేచ్చగా ప్రభుత్వ అనుమతులు లేకుండా కుండ్లు రాళ్లు రాయి రప్పలు కొండాపూర్ పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారని గుండ్లు రాయిరప్పల కింద ఏముంది అని అనుమానంలో వ్యక్తమవుతున్నాయని శీర్షిక ప్రజా జ్యోతిలో.సోమవారం వెళ్ళవాడింది. ఈ శీర్షికపై స్పందిస్తూ గ్రామ ప్రజలు టిప్పర్ లారీలను అడ్డుకొని చూడగా టిప్పర్ లారీలల్లో గుండ్లు రాళ్లు రెప్పల కింద మట్టి తరలిస్తూ నామిక వాస్తు కొన్ని రాళ్లు వేసుకొని మీద ఏమి తెలియనట్లుగా వ్యవహరించారని గ్రామస్తుల అడ్డుకొని మనవరా బస్తానికి పోలీసులకు టిప్పర్ లారీలను అప్పగించారు. వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. పట్టపగలే జాతీయ రహదారి కుండా అక్రమ మట్టి రవాణా చేస్తుంటే మనోహరాబాద్ మండలంలోని అధికారులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతో నిద్రపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఏ రాలే కదా అని అనుకుంటే గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ అక్రమ మట్టి తందాదారులు హిస్టారేతిలో డబ్బులు సంపాదిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు..

-తూప్రాన్ సిఐ రంగాకృష్ణ..




వెల్దుర్తి-తూప్రాన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14: రోడ్లపై ధాన్యాన్ని ఎండ పోసి ఇతరుల మరణానికి కారణం కావద్దని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ అన్నారు. రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనపడక వాహనదారులు ఢీకొని చనిపోయిన సంఘటనలు జిల్లాలో చోటు చేసుకున్నట్లు తెలిపారు. బావి దగ్గర, ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆర పెట్టుకోవడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావద్దు అన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యజ్ఞం.. అభినందనీయం: ఎమ్మెల్యే

యజ్ఞానికి హాజరైన మాణిక్ రావు



జహీరాబాద్, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్): ఝరాసంగం మండల్ విశ్వశాంతి కోసం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ప్రతి నెల బహుళవిదియ రోజున మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సోమవారం ఆశ్రమ ఆవరణంలో నిర్వహించిన మృత్యుంజయ లక్ష జప యజ్ఞం, శివపార్వతుల కళ్యాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యోతిర్లింగాలకు, దత్తాత్రేయ స్వామి, అత్రి అనసూయ, పంచ వృక్షాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఉదయం గోపూజ, గణపతి పూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యజ్ఞశాలలో మహా మృత్యుంజయ ప్రారంభించారు. భక్తులు శ్రీ మహా మృత్యుంజయ మంత్రాన్ని లక్షసార్లు పారాయణం చేశారు. మధ్యాహ్నం 2:01 నిమిషాలకు మహా మృత్యుంజయ యాగం మంగళహారతి నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఎమ్మెల్యేకు ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ పూలమాల శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు సంగమేశ్వర్, రాజు, పండరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, సిద్దన్న పాటిల్, బజాజ్ బాబా, రాజేందర్ తదితరులు ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ గోటూరు రమేష్ పాటిల్, కమిటీ సభ్యులు కోట శ్రీనివాస్, బి. కృష్ణ, బోయిని ఎల్లన్న, నాగన్న పాటిల్ తగు ఏర్పాట్లు చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ పట్టణములో డా.బిఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలవేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం జహీరాబాద్ పట్టణంలో డా??బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన డా??బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ సభకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థికవేత్త రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి జహీరాబాద్ పట్టణంలో పూలమాలవేసి నివాళ లర్పించడం చాలా సంతోష కరంగా ఉందన్నారు. యావత్ భారత్ మొత్తం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి ఆశయాలను సాధించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ జెడ్పీటీసీలు రాందాస్,నరేష్,మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లుశేఖర్,తాహేరా బేగం,మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్, మాజీ ఏ యం సి వైస్ చైర్మన్ అక్బర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు జావిద్, హర్షద్ పటేల్, అశ్విన్ పాటిల్, తాహెర్ పాటిల్, కె.జగదీశ్వర్ రెడ్డి,రాజు నాయక్, సునీల్, నర్సింహ యాదవ్, అక్షయ్ జాడే, రాజు, జహీర్ అరబ్బీ, ప్రమోద్, జగదీష్, మోహిన్, నిజాం మరియు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ యం.పి.టి.సిలు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న వై.నరోత్తం



జహీరాబాద్, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా టిఎస్ఎస్ సిసిడిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలో గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వై.నరోత్తం మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ గారు అందించిన సేవలు అమోగమని భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా అంబేద్కర్ గారు దేశ రాజ్యాంగాన్నీ తీర్చి దిద్దారని అన్నారు. వారు ఆశయాలను కొనసాగిస్తూ వారు చూపిన మార్గంలో మనమందరం నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.మాణిక్ ప్రభుగౌడ్ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి.బాల్ రాజ్,శివ కుమార్, పి.జి. ఈశ్వర్, యస్. గోపాల్, చెంగల్ జైపాల్, బి. వేణుగోపాల్, యస్.శ్రీనివాస్, రాజేందర్, దిలీప్, ప్రేమ్ కుమార్, ప్రకాష్, సునీల్, పాల్గొన్నారు.

# శ్రీ రమాంజనేయ ఆలయ నవగ్రహ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం



జహీరాబాద్, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్) : నియోజకవర్గ పట్టణంలోని హమాలి కాలనీ రమాంజనేయ మందిరంలో జరిగిన నవగ్రహ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మరియు మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని ఆలయ అర్చకులు, వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, మాజీ ఎంపీటీసీ అశోక్, కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, మరియు ఆలయ కమిటీ భక్తులు కాలనీ వాసులు, చిన్నలు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్ ఆర్డీవో మైపాల్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) : బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు అని ఆర్డిఓ మైపాల్ పేర్కొన్నారు.సోమవారం రెవెన్యూ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అంతరం ఆర్డీవో మాట్లాడుతూ దీనజనొద్దరణకు పూనుకున్న అకుంఠిత దీక్షాపరుడు అంబేద్కర్.ఆయన ఆశలను అందరు కొనసాగించాలన్నారు.డీఏవో సహదేవ్,కార్యాలయం సిబ్బంది ఉన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-భావితరాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్.**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత విశ్వ మానవుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వెల్దుర్తి మండల కేంద్రం లో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్,వెల్దుర్తి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు జెగ్గ అశోక్,తోట నరసింహులు, రమేష్ చందర్,బిఆర్ఎస్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహానుభావుడు అంబేద్కర్

**కంగ్టి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** ప్రపంచ దేశాలు అంబెద్కర్ అనే మహనుభావుని వైపు చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని తడ్కల్ లో సోమవారం నిర్వహించిన అంబెద్కర్ 134వ జయంతి సందర్బంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అంబెద్కర్ మహామేధావి అని ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే అందరు పదవులు, హక్కులు అనుభవిస్తున్నారని అన్నారు. అంబెద్కర్ చదువు గురించి ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని, అంబెద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే భారతదేశం అభివృద్దికి మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో భాగస్వములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జివిఎ్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుర్రపు మచ్చేందర్, మాజీ ఎంపీపీ పండరినాథ్ రావ్, మాజీ జడీపీటీసీ ఆంజనేలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చిన్న మల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్కి గంగారాం. అంబెద్కర్ సంఘం నాయకులు,షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సమాజ్ నాయకులు సాయిలు,జైపాల్,మారుతి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**



**మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14, :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిఎన్జిఒ భవన్ లో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో మాట్లాడుతూ అంటరానితనం, నిరక్షరాస్యత నిర్మూలన, బడుగు బలహీన వర్గాల, ముఖ్యంగా మహిళల హక్కుల కోసం రాజ్యాంగంలో ప్రధాన అంశాలు పొందుపరిచిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారిని స్మరించుకున్నారు. స్వేచ్ఛ,సమానత్వం, సౌదరబావం సామాజిక, ఆర్థిక,రాజకియ న్యాయాన్ని అందించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు అందరం కలిసి నడవాలని పిలుపునిచ్చారు. బానిస భావాలు కలిగిన వ్యక్తి కంటే స్వతంత్ర భావాలు గల బానిస వెయ్యి రేట్లు మేలని అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. అనంతరం టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి శశికళ ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, డిఎం %d% హెచ్ ఓ శ్రీరామ్, డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ శివదయాల్, మెప్మా పిడి ఇందిరా, డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ నాగరాజు లతో కలిసి పాల్గొని మాట్లాడారు, స్థానిక అంబేద్కర్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటీ కార్యదర్శి జెల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన జయంతి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ రమాదేవి, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్ లతో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో టీఎన్జీవో జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, కోటి రఘునాథరావు, ఫజలుద్దీన్ సంయుక్త కార్యదర్శి పంపరి శివాజీ, కార్యవర్గ సభ్యులు సతీష్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, కాంస్య విగ్రహ కమిటీ కోశాధికారి మంగ మనోహర్, కార్యనిర్వాహక కార్యదర్శి బొందుగుల నాగరాజు, హైమద్, జర్నలిస్ట్ శంకర్ దయాల్ చారి, మొగులయ్య, సంక్షేమ అధికారులు పద్మజ, తులసి రామ్, శివరాం, జనార్దన్, విక్రమ్ స్వామి, రమేష్, శ్రీనివాస్, నవీన్ తదితర ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు సామాజిక సంఘాల వాదులు, అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడే సంఘసంస్కర్తలు అస్తరుగళ్ల బాలరాజ్, మురళి, దుబాషి సంజీవ్, కల్లూరి సంజీవ్ రామస్వామి, అలారం రత్నయ్య, గంగుల శ్రీనివాస్, యాదగిరి, సురేష్, పద్మారావు, నాగరాజు, నోముల శ్రీకాంత్, సామెల్, పాల్గొన్నారు.

## మహనీయుడికి ఘన నివాళి



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 14.:** రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కే దక్కుతుందని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి లు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్ బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి.జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైంద న్నారు. అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళితబంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని, పదేండ్ల కాలంలోనే సత్ఫలితా లనిచ్చాయని అన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

**సంగారెడ్డి, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్) :** భారత రాజ్యాంగ డాక్టర్ అంబేద్కర్ సాహెబ్ ప్రతి ఒక్కరు అడుగుజాడల్లో నడుచుకో వాలని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ రాజేశ్వర్ అన్నారు. సోమవారం నాడు సంగారెడ్డి పట్టణంలో



డాక్టర్ బాబా అంబేద్కర్ జయంతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆయన ఆశాజ్యోతి అని ఆయన అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం సరిగ్గా అమలు చేయడం లేదని అన్నారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని యువకులు మేధావులు మహిళలు పార్టీ అభిమానులు చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ ఎన్నికల వాల్‌పోస్టర్ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మునీర్ శ్రీనివాస్ జర్రు సంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు ఉమారాణి పద్మ మంజుల బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

**జై భీమ్ సంఘం, భారతీయ జనతా పార్టీ నాయకులు**

**జహీరాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్) :** మొగుడంపల్లి మండల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగా నిర్మత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొగుడంపల్లి మండల మాజీ జడ్పిటిసి విజయ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి సమాజంలో సమానత్వం మన హక్కులను పరిపాల విధానాన్ని సమాజంలో కులమతాలు బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా సమ సమాజం కోసం నడవాలని వారు అన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఆధారన కలిగిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారత దేశాన్ని దృఢమైన రాజ్యాంగం అందించారని యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ముఖ్య నాయకులు, బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, జగన్నాథ్ హిందూస్ సతోలి శ్రీకాంత్, వీర రెడ్డి, మల్లి కార్జున్ స్వామి, రామన్న, మధు చౌహాన్, ఉమేష్ లాల్, రూప్ సింగ్, ఆనంద్, పాల్గొన్నారు.



## భారతదేశ రాజ్యాంగ కర్త. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి'.

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారి సాయిలు**

**ప్రజా జ్యోతి :** బడుగు, బలహీన దళిత వర్గాలు అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలు నెరవేరుతాయని కల్హేర్ మండలం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సాయిలు అన్నారు. మండలంలోని బీబీపేటలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలన్నారు.. బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండు సురేశ్, అశోక్, దీపక్, అరుణ్ యువకులు అభిమానులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసర్ లో సుడిగాలి బీభత్సం వల్ల టెంటు కుప్ప కూలి ముప్పై మందికి గాయలు



**సిర్గాపూర్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో సోమవారం నాడు జరిగిన నరేంద్ర చార్య పాదుక దర్శనంలో సుడిగాలి బీభత్సం తో టెంట్లు కుప్పకూలాయి. ఇందులో 30 మందికి గాయాలయ్యాయి. వీరికి 108 అంబులెన్స్ లో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు- ఇందులో ఇద్దరికీ కాలు, చెయ్యి విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చాలామందికి తలకు బలంగా తగలడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో సిటి స్కానింగ్ చికిత్సలు చేస్తున్నారు- ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతున్నారు. మరి కొంతమంది వాసర్ లో ఖేడ్ లో స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నారు

## నేడు కౌడిపల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించనున్న ఎమ్మెల్యే సునీత రెడ్డి,



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 :**కౌడిపల్లి మండల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లను నర్సాపూర్ శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరై వెంకటరావుపేట్, రైలాపూర్ నాగసన్ పల్లి, తిమ్మాపూర్, మహమ్మద్ నగర్, కౌడిపల్లి వెల్మకన్న పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామగౌడ్ తెలిపారు ఎంపీపీ వైసీపీ, జడ్పిటిసి స్థానిక మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు , నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున హాజరై కొనుగోలు కేంద్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞానిగా ప్రపంచ దేశాలు గుర్తింపు" గైని దేవదాస్..

**ప్రజా జ్యోతి,సంగారెడ్డి :** జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లో సోమవారం నాడు జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ మహాసేన అధ్యక్షులు బాబ్రా అధ్యక్షతన చేరని కార్యక్రమంలో జిల్లా దళిత నాయకులు గైని దేవదాసు మాట్లాడుతూ నిమ్మ జాతులో పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను యుక్క జ్ఞానాన్ని ప్రపంచ దేశాలన్నీ నేడు గుర్తించి నేడు తమ తమ దేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడం శుభ సూచకమన్నారు. తన కుటుంబమును త్యాగం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ నిమున వర్గాల కొరకు వారి హక్కుల రాజ్యాంగంలో పొందుపరిచి నేడు ఈ జాతులలో ఆర్థిక రాజకీయ సాంఘిక చైతన్యాన్ని రగిలించిన గొప్ప మహానుభావుడన్నారు. సొసైటీ మాజీ చైర్మన్ ముదలం వీరిశెట్టి . బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం సంగమేశ్వర రావు కల్లేరు మండల కాంగ్రెస్ .



భూరుగుల పోచయ్య పార్టీ అధ్యక్షులు. పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి పలువురు వక్తలు ఆయన యొక్క త్యాగాన్ని జ్ఞానాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేటి సంఘం మాజీ చైర్మన్ వెంకటరెడ్డి మాజీ క్వశ్చన్ నెంబర్ సర్దార్ సెట్ కోడి గంగారాం సత్య గౌడ్ మాజీ సొసైటీ చైర్మన్ బాల్రెడ్డి గంగారెడ్డి పిట్ల శంకర్, గోవింద్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**46 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక**

**మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14,** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఓకే పాఠశాలల్లో చదువుకున్నారు. ఎంతో ఆత్మీయంగా గడిపిన వారు వెల్దుర్తి మండలం కుక్కునూరు ప్రాథమిక పాఠశాలలో 1979లో ఏడవ తరగతి అయిపోగానే ఉన్నత పాఠశాలలో చదువు కోసం వేరే వేరే ప్రాంతాలలోకి వెళ్లి విడిపోయారు. అయితే సంవత్సరాలు క్షణాల్లో గడిచిపోయాయి.అందరూ జీవితాల్లో స్థిరపడ్డారు. తమ చిన్ననాటి స్నేహితులు ఎలా ఉన్నారు.. ఏమి చేస్తున్నారు.. తెలుసుకోవడానికి వాట్సప్ ప్రపంచం కొంతమందిని దగ్గరికి చేర్చింది. సోమవారం మెదక్ లోని ఓ మిత్రుడు ఇంటిని వేదిక చేసుకుని కలుసుకున్నారు. 46 సంవత్సరాల తర్వాత విడిపోయి తిరిగి కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. మళ్లీ కలుస్తామనుకోలేదని భగవంతుడే ఇలా కల్ల కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. సంవత్సరానికోసారి తప్పకుండా



కలుసుకుందామని మిగతా స్నేహితుల అడ్రస్సులు సేకరించి వచ్చే సంవత్సరం అందరం కలుసుకునేలా చర్యలు తీసుకుందామని నిర్ణయించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నర్సింలు, భాస్కర్, వెంకటేశం, నరేష్, గంగాధర్, యాదయ్య, లక్ష్మీ, నరసింహారావు, పద్మ , యమున, రాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

నారాయణఖేడ్: రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ర్యకల్ రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి కలిసి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర అపూర్వం. సామాజిక సమానత్వాన్ని సాధించేందుకు ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికీ ఆదర్శం" అని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దీనిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ 'జై భీమ్ జై బాబు జై సంవిధాన్' పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. "డాక్టర్ అంబేద్కర్ కలలు కని ఆశయాలనెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. నిరుపేదలు, దళితులు, గిరిజనులు, ఆదివాసుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అంబేద్కర్ చూపిన మార్గంలోనే నేడు కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది. న్యాయం, సమానత్వం, స్వాభిమానం కోసం ఆయన పెట్టిన అడుగులపై మనం నడవాల్సిన



అవసరం ఉంది," అని తెలిపారు. అనంతరం రాజ్యాంగ పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, విఠల్ రావు పాటిల్, డానియల్, అర్జున్, సంజయ్, సామెల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సప్తాహ కార్యక్రమంలో అపశృతి



**నారాయణఖేడ్:** సిర్గాపూర్ మండలంలోని వాసర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన సప్తాహ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. అకస్మాత్తుగా ఏర్పడిన గాలి దుమారంతో టెంట్ కూలిపోయి సుమారు 30 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు లోనయ్యారు. గాయపడ్డ వారిని వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ హాస్పిటల్‌కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ %-% "గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి. అవసరమైతే సంగారెడ్డి హాస్పిటల్‌కు తరలించండి" అని వైద్యులను ఆదేశించారు. "ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణాపాయం లేదని, అందరూ ప్రమాదం నుంచి బయటపడ్డారని" ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్ రాజ్, బాస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగి ఆత్మహత్యయత్నం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :** మహిళ తన నాలుగు సంవత్సరాల బాలుడితో నీట మునిగి చనిపోయేందుకు యత్నించిన ఘటన సోమవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయరావు చెరువు వద్ద చోటు చేసుకుంది.పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి..పట్టణానికి చెందిన మన్నె జయ (33)కుటుంబ కలహాలతో చెరువులుకి దూకి చనిపోయేందుకు ప్రయత్నించింది.అక్కడే ఉండి గమనించిన వాచ్మెన్ వెంటనే పోలీసులకి సమాచారం అందించాడు.వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ పాండారి,భిక్షపతి,యాదయ్య,నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని సగానికి మునిగిన జయ'ను,తన కుమారుడిని ఒడ్డుకు చేర్చి పోలీస్ స్టేషన్ కి తరలించారు.అనంతరం బాధితురాలు అయినటువంటి జయమ్మ భర్తను పోలీస్ స్టేషన్కు పిలిపించి ఎస్సై లింగం ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.

డిపోలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణ ఖేడ్ రవాణా సంస్థ భవనంలో సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించడం జరిగినది.డిపో ఉద్యోగులందరికీ భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో భాగంగా డిపో మేనేజర్ గారు జెండా ఎగరవేసి సభ ఏర్పాటు చేయడం జరిగింది డిపో మేనేజర్ మల్లేశం గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు గురించి తెలియజేయడం జరిగినది. అసిస్టెంట్ ఇంజనీర్ దశరథ రావు డి సి రాములు. హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, నెహ్రూ ,కాశిరాం ,బీరయ్య , చీమలపాడు రాజు , మానిక్ప్రభు , మోహన్ , కిషన్ ప్రసాద్ , పాండు , %ాణ×% విట్టల్ , భాస్కర్ , రవి , శివశంకర్, రాధ కృష్ణ . డిపో ఉద్యోగస్తులు తరితరులు పాల్గొన్నారు. డిపో ఉద్యోగస్తులు అందరికీ సన్మానం చెయ్యడం జరిగింది.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**-అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**



**అందోలు, (ప్రజాజ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉనికిని, భరత భూమిలో ఆయన ప్రస్థానాన్ని అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా అభివర్ణించారు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 161 వ జాతీయ రహదారి జోగిపేటలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి క్రాంతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణం, పల్లె, గల్లి తేడా లేకుండా వాడవాడలో జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందాన్నిస్తుందని అన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అంబేద్కర్ అవిరళ కృషి చేసారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు రిజర్వేషన్ల రూప కల్పనలో కీలక భూమిక పోషించిన మహనీయుడు అంబేద్కర్. ప్రపంచం లోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగ రచన చేసి భారత రాజ్యాంగ నిర్మాత గా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, భారతదేశ సమగ్ర అభివృద్ధిలో అన్ని వర్గాలను సంపన్నం చేయాలన్న సంకల్పంతో రిజర్వేషన్ల భావాన్ని రాజ్యాంగంలో పొందుపరిచి వెనుకబడిన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అంబేద్కర్ కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మనంఅందరం కృషి చేయాలి. అటువంటి మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామ గౌడ్, మాజీ ఐ ఎం సి చైర్మన్ డి బి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, పత్తి వీరేశం, మాణిక్ రెడ్డి, హరినారాయణ వర్మ, ఎ.శంకరయ్య, మొగులయ్య, దాసరి దుర్గేశ్, బిర్ల శంకర్, పూస నాగరాజు, ఖలీల్, రఫిక్, ఇమ్రాన్, బబ్లూ, ఆకుల శంకర్, లక్ష్మణ్, పోచయ్య, శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, పరిపూర్ణం అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:** హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు ఆదివారం హాస్టల్ విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే వసతి గృహంలో సందర్శించారు విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు హాస్టల్లోని అన్ని రూములు తిరిగి పరిస్థితిని ఆరా తీశారు హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిబ్బందిపై మండిపడ్డారు ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచి ఇస్తున్నప్పటికీ హాస్టల్లో బియ్యం చింతపండు తప్ప ఏ ఒక్క వస్తువు లేకపోవడం విడ్డూరమన్నారు సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వేసవి సెలవుల పూర్తి అయ్యేనాటికి హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు డాక్టర్ శ్రీకాంత్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా , నాయకులు దుర్గా రెడ్డి, పోలా నవీన్ కుమార్ కిషోర్ గౌడ్ సందీప్ కుమార్ సారా ప్రతాప్ గౌడ్, హాస్టల్ వార్డెన్ నర్సమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:** హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు ఆదివారం హాస్టల్ విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే వసతి గృహంలో సందర్శించారు విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు హాస్టల్లోని అన్ని రూములు తిరిగి పరిస్థితిని ఆరా తీశారు హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిబ్బందిపై మండిపడ్డారు ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచి ఇస్తున్నప్పటికీ హాస్టల్లో బియ్యం చింతపండు తప్ప ఏ ఒక్క వస్తువు లేకపోవడం విడ్డూరమన్నారు సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వేసవి సెలవుల పూర్తి అయ్యేనాటికి హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు డాక్టర్ శ్రీకాంత్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా , నాయకులు దుర్గా రెడ్డి, పోలా నవీన్ కుమార్ కిషోర్ గౌడ్ సందీప్ కుమార్ సారా ప్రతాప్ గౌడ్, హాస్టల్ వార్డెన్ నర్సమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టు బడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిగి పట్టణములో సోమవారం వారి విగ్రహానికి నివాళులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి అన్ని దేశాల రాజ్యాంగలను పరిశీలించిన అనంతరం భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే విధంగా అణగారిన వర్గాలకు అందరికీ న్యాయం చేకూరాలంటే రాజ్యాంగం ద్వారానే సాధ్యమని అధిష్టమైన రాజ్యాంగాన్ని నేర్పించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా బడుగు బలహీన వర్గాలను సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అవకాశం ఉంటుందని నమ్మి రాజ్యాంగంలో రిజర్వేషన్ చేర్చిన ఘనత బి.ఆర్ అంబేద్కర్ దని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం వారు సమాజాతం కోసం భారతదేశ అభివృద్ధి కోసం చదువు ద్వారా మరియు జ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధిని చేసుకోవచ్చని తెలిపారని దానిని ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈరోజు తెలంగాణలో అన్ని వర్గాలను ఆదుకోవాలని లక్ష్యంతో దేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ వర్గీకరణను చేపట్టిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపింది అని తెలిపారు. అదేవిధంగా పేదవాడికి సన్న బియ్యం ఇవ్వాలని లక్ష్యంతో రేషన్ కార్డులకు ప్రతి కుటుంబానికి తెలంగాణది అని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో అన్ని రంగాలలో రోడ్లు మరియు విద్యా వైద్య రంగాలలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. విద్య వ్యవస్థను పటిష్టం చేయడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను తెచ్చి ప్రతి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యా అందించాలని తపనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో తెచ్చారని తెలిపారు. పరిగి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షులు పార్థసారథి పంతులుగారు మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ బాలకృష్ణ ప్రసాద్ మైపాల్, అక్బర్ హుసైన్, సర్వర్ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు

**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్) :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఝరాసంగం ఎంఐఎం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని జమియత్ ఉలమా-ఇ-హింద్ మండల అధ్యక్షులు సయ్యద్ మజీద్ ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరళ కృషి చేస్తోందని చెప్పారు.

## బడుగుల దీప్తి.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్..



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు వెల్దుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మరియు తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , ఇతర రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెల్దుర్తి మండల వ్యాప్తంగా సోమవారం జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఊరూరా పండుగ వాతావరణం తలపించగా.. జైభీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి.ద

## అంబేద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శనీయం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శనీయమని తుజాల్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని తుజాల్పూర్ గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి అంబేద్కర్ పునాదులు వేశారు.తన జీవితాన్ని పేదలకు,అనగారిన దిగువ కులాలకు చెందిన ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అంకితం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు.కార్యదర్శి వెంట గ్రామస్తులు కలాలి అనిల్ గౌడ్,గాలి లక్ష్మీనారాయణ,స్వామి,పోచయ్య,నాగేష్,శేకులు,రాజు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శం



**కొడంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి న్యూస్:** ప్రపంచ దేశాలకు అంబేద్కర్ ఆదర్శమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి అన్నారు.కొడంగల్ లోని నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్వో విజయ్ కుమార్.సిఐ శ్రీధర్ రెడ్డి లు ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు, అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్.మున్సిపాల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి.కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు.అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా గాంధీ నగర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ..దేశ ఘనకీర్తిని ప్రపంచ దేశాలకు చాటడమే కాకుండా భారతదేశ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ని అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్య పరంగా అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ కలలు నేరవేర్చినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి.పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము.పట్టణ కార్యదర్శి రాము. ఎండి.యూసుఫ్.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య. పిఏసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్.ఎస్సి.ఎస్టి పలువురు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ 134 వ జయంతి వేడుకలో పాల్గొన్న బి ఆర్ఎస్ నాయకులు



**కొడంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ నియోజకవర్గంలో అంబేద్కర్ చౌరస్తా విస్తీర్ణం- అంబేద్కర్ విగ్రహం పునర్నిర్మాణంలో భాగంగా జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిగార్లు,ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఏరాన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొడంగల్ చౌరస్తాను విస్తీర్ణం చేయకుండా సాదాసీదాగా, విగ్రహావిష్కరణ చేయడం సరైన పద్ధతి కాదని గుర్తు చేయడం జరిగింది. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ ప్రయాణించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,కోట్ల మైపాల్, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,కోట్ల యాదగిరి,మాజీ సర్పంచ్ రమేష్ బాబు, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి,నవాజ్,దస్తప్ప,లగచెర్ల సురేష్,సేనమల్లేష్ తదితరులు పాల్గొన్నారు..



**మోమిన్ పెట్ మండల కేంద్రంలోని దేవరంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు గ్రామ అంబేద్కర్ యువజన సంఘల సభ్యులు**

**మోమిన్ పెట్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అమ్మలు అక్కలు చిన్నారి బాల బాలికలు అందరి సమక్షంలో యువజన సంఘం అధ్యక్షుడు మీసాల ప్రేమ్ కుమార్ సభ్యుల యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి గ్రామ లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కుమార్ కార్యదర్శి బాల్రాజ్ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ అనుబంధ వ యువజన సంఘం సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేశారు మరియు యూత్ సభ్యుడు కావాలి రవీందర్ అన్నదాన కార్యక్రమం చేశారు తదుపరి బైక్ ర్యాలీ నిర్వహించారు చక్రం పల్లి చీమలు దారి మోమిన్ పెట్ కేసారం బాల్రెడ్డి గూడా ఎన్కతల గ్రామ కార్యదర్శి నర్సింలు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు వివిధ గ్రామాలలో ఈ బైక్ ర్యాలీ కార్యక్రమం జరిగింది కార్యక్రమం విజయవంతం చేసిన కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు దేవరంపల్లి అంబేద్కర్ యువజన సంఘం గ్రామాల సభ్యులకు

## భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**యాలాల్:(ఏప్రిల్ 14) ప్రజా జ్యోతి:** యాలాల్ మండలం అగ్గనూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ....భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు భీమయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్,మాజీ సర్పంచ్ అగ్గనూర్ భీమప్ప, కలాల్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# నవ భారత నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్

**ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా**

**మోమిన్ పేట్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** మోమిన్ పేట్ మండలం దుర్గం చెర్వు గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, జయంతి ఉత్సవాలలో పాల్గొన్న అంబేద్కర్ యూత్ అధ్యక్షులు శంకర్ కార్యదర్శి మహేందర్ మాజీ సర్పంచ్ హరి శంకర్, మాజీ సర్పంచ్ వేమా రెడ్డి మోమిన్ పేట్ %ఎతీం% పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సహేందర్, మండలం %ఒ\% సెల్ అధ్యక్షులు క్రిష్ణ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్ %ఎతీం% పార్టీ గ్రామ అధ్యక్షులు క్రిష్ణ మార్పల్లి %ాాజ్% డైరెక్టర్ వెంకటేశం నాయకులు పెట్లోళ్ళ శేకర్ సత్యనారాయణ గౌడ్ వెంకటేశం గౌడు. మురళి గౌడ్ అంజి జనార్దన్ మురళి చింటూ మోహన్ నరేందర్ మొజు %ఎ% గౌస్ %ఎ% మొగులు నర్సిములు శ్రీకాంత్ రమేష్ భాను భాబ్లు మురళి మహేందర్



మాల్లయ్య జనార్దన్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరియు %ఎతీం% పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చౌడాపూర్,మందిపాల్ గ్రామంలో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత అని అంబేద్కర్ బడుగు,బలహీనవర్గాలు,దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు.ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్మటి అశోక్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శి మందిపాల్ వెంకట్,మాల మానాడు జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బి శీను,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్,మాజీ పి ఆర్ టి యు



అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు,చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కుమార్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య, చౌడాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, బాల కిష్టయ్య,మందిపాల్ అధ్యక్షులు శివకుమార్, మొగులయ్య, కొత్తపల్లి చెన్నయ్య,వీరాపూర్ రాములు,చౌడాపూర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్,యువజన సంఘాల నాయకులు,గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు ఆయా గ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబండ వర్గాల ఆశ జ్యోతి -రాజ్యాంగ రూప కర్తకు ఘన నివాళులు

### -ఘనంగా జయంతి ఉత్సవాలు

**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** తాండూర్ మండలం అంతారం, గౌతాపూర్ గ్రామాలలో జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సోమవారం రోజు మండలంలోని అంతారం గౌతాపూర్ గ్రామాలలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు .అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యువజన సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, పట్లోళ్ళ నర్సింలు, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప,గౌతాపూర్ మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, మ్యాతరి వెంకటేష్, మహిళలు యువజన సంఘ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అపర మేధావికి ఘన నివాళులు

**-అన్ని వర్గాల ఆశ కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి:** అపర మేధావి డాక్టర్ జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు తాండూర్ మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలతో పాటు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగమే లేకుంటే బడుగు బలహీన వర్గాల వారు నేడు రాజ్యమేలే పరిస్థితులు ఉండేవా అంటూ స్మరించుకున్నారు. ఒక పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రపంచ స్థాయిలోనే ఒక మేధావిగా గుర్తింపు పొందిన మహనీయుడిగా అయన మేధాశక్తిని ఉపయోగించి దేశానికీ లికిత పూర్వకమైన రాజ్యాంగం రచించడం బావి తరాల కోసం రూపొందించిన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచ దేశాలలో మరెవరికి సాధ్యం కానీ విదంగా భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప శక్తిమంతుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ,గూడెపు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ గౌడ్, పి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ బీమ్ రెడ్డి ,వై గోవింద్ రాజ్ గౌడ్, కుర్వ మల్లప్ప, శంకర్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప, తదితరులు ఉన్నారు.



## జుంటుపల్లిలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు.స్వేచ్ఛ సమానత్వం కోసం,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శేఖర్,ఆశప్ప,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,విజయ్ కుమార్, వెంకట్ రాములు,చంద్రప్ప,మోహన్ రెడ్డి,శాంతప్ప తదితరులు పాల్గొన్నారు,

## వీడియో కాన్ఫరెన్స్ మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించిన భూభారతి ప్రారంభోత్సవం



**మోమిన్ పెట్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** మోమిన్ పెట్ లోఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైమహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జయశంకర్, నాయకులు సుభాష్, గౌడ్ ఎజాస్ పటేల్ వారాల సిరజుద్దీన్,మహమ్మద్ అఫ్సర్, సోమరపు రవి, వ్యవసాయం విస్తరణ అధికారులు పెంటయ్య, స్వాతి , రైతులు శేఖర్ గౌడ్, నాగన్న, రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువ నాయకుడు జన్మదిన వేడుకలు.

**ధారూర్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి):** మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వడ్డే ఎల్లప్ప జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు యువ నాయకులు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# బషీరాబాద్ మండలంలో ఘనంగా134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,**

**బషీరాబాద్ లో వచ్చే సంవత్సరం అంబేద్కర్ భవన్లోని వేడుకలు చేసుకుందాం**

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి,**

**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో సోమవారం రోజు జీవన్గి, దామర్ చెడ్, కాశీంపూర్, నవాంద్గి, కొర్విచెడ్ ,మైల్వార్,ఎక్మాయి, పలు గ్రామాలలో134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి తాండూరు ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయిస్తా వచ్చే సంవత్సరం అంబేద్కర్ భవన్లోని జయంతి వేడుకలు చేసుకుందామని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచి నందువలన తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది పేర్కొన్నారు,భారత రాజ్యాంగ శిల్పి విద్యావేత్త, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాల కల ఏ బి సి డి వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేయడం ఈరోజే జీవోలు విడుదల చేయడం జరిగింది అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పాడి పూజ కార్యక్రమంలో



ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శంకరప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సత్యం సార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ , అనిల్ గౌడ్, సిద్దు, శ్రీకాంత్ ,అనూఫ్, మునీర్, మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి,భీమప్ప శ్రీహరి, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్ , నరేష్ చౌహన్, రాము నాయక్ , రాములు,మంజునాథ్ శ్రీనివాస్, సురేష్,ఖాలీద్ ,బసప్ప,ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దోమ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ...భారతదేశంలో నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుతున్న రిజర్వేషన్లు గానీ,సంక్షేమ పథకాలు గానీ అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైతుందనీ కావున అలాంటి మహనీయుని మార్గదర్శకంలో నేటి సమాజం నడుచుకోవాలని సూచించారు.అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకనుగుణంగానే పనిచేస్తుందని,ఇటీవలే ఎస్సీ వర్గీకరణ బిల్లు కు ఆమోదం తెలిపిందనీ,అలాగే పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పథకం కూడా ప్రారంభించిందనీ,అలాగే ఇందిరమ్మ ఇళ్ళు,రాజీవ్ యువ వికాస్ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి,సియం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,చంద్రకాంత్,నరేష్,గుడి ప్రధానకార్యదర్శి జి.మొగులయ్య,ఎర్ర సారంగి,ఎర్ర ఇస్వయ్య, పిఏసియస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీనివాస్,సండి కృష్ణయ్య,పిరంగి చెన్నయ్య, సెక్రటరీ రవీంధర్ రెడ్డి,అంగన్ వాఢి టీచర్స్,ఆశవర్కర్లు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

**మోమిన్ పేట్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** ఈ సందర్భంగా డీలర్ రాములు మాట్లాడుతూ. రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంతో పాటుగా దేశ ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. సామాజిక మార్పుకు కారణమైన బాబు జగ్జీవన్ రామ్ ,జ్యోతిబా పూలే, అంబేద్కర్ గార్లు జన్మించింది ఎప్రిల్ నెలలోనే.అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో తల్లిదండ్రులు.రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ లకు జన్మించారు, వారి పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్.అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడు. సమాజంతో పాటు రాజ్యమే కదిలింది. అంబేద్కర్ రాజ్యాంగమై నిలిచాడు.స్వాతంత్ర్య భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.దాంతోపాటు, దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను ఆయనకు మన తొలి ప్రధాని నెహ్రూ అప్పగించారు. భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి అంబేద్కర్ ను అధ్యక్షునిగా నియమించింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. దేశానికి స్వాతంత్ర్యం భిక్ష గాంధీ గారిది అయితే, పరిపాలన సజావుగా జరగడానికి, దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ గారు. సుపరిపాలన జరిగి పేదలకు, అన్ని కులాలు, మతాలకు న్యాయం జరగాలనే సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారు.మతాలకు అతీతంగా అందరూ పవిత్రంగా భావించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేద్కర్ గారు తాను జీవితంలో అత్యున్నత స్థానానికి వెలిగి... తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, ఉన్నాయివిద్యార్థుల పుస్తకం, ఉద్యోగుల కలం, పేదల అన్నం అంబేద్కర్.స్వతంత్ర భారతదేశం ప్రజాస్వామ్య పరిపాలనకు మూల స్థంభమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి డా. బి ఆర్ అంబేద్కర్ భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి2సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రూపొందించారు.దఅణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కారణం. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబేద్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుంది.రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను ,ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించింది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ (జయంతి వేడుకలు యాలాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను వివక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాస్ నాగారం పండు గౌడ్ రాపోలు రాములు భాస్కరాచారి అన్నారం రాజు కిషన్ రావు నర్సింలు మలగిరి రాజు మల్గేరి నర్సింలు కొప్పుల సాయిలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ దేశాలు మెచ్చిన మహనీయుడికి ఘన నివాళులు

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సై విఠల్ రెడ్డి**

**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి:** ప్రపంచ దేశాలను అబ్బురపరిచే విధంగా ఎక్కడ లేనివిధంగా లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనేతకు నిత్యం స్మరిచ్చుకోవాల్సిన అవసరం కూడ ఉందని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆనంద్ కుమార్ గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూర్ మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలతో పాటు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగమే లేకుంటే బడుగు బలహీన వర్గాల వారు రాజ్యమేలే పరిస్థితులు ఉండేవా అంటూ గుర్తు చేశారు . ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి ఉన్నత చదువులు చదివి ప్రపంచ స్థాయిలోనే ఒక గొప్ప మేధస్సుతో ఎన్నో డిగ్రీలు పూర్తి చేసి పట్టబద్రుడిగా తన మేధాశక్తిని భారత రాజ్యాంగం రచించడం కోసం



ఉపయోగించిన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచ దేశాలలో మరెవరికి కూడ సాధ్యం కానీ విధంగా దేశానికీ రాజ్యాంగాన్ని అందించిన గొప్ప శక్తిమంతుడని గుర్తు చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,గూడెపు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ గౌడ్, పి శ్రీనివాస్ రెడ్డి,జే శేఖర్,వెంకటేష్,వై గోవింద్ రాజ్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,కుర్వ మల్లప్ప, శంకర్, నరేష్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప, తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని మనమే పరిరక్షించుకుందాం

**మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి**

**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** రాజ్యాంగాన్ని మనం అందరం పరిరక్షించుకుందాం మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల ప్రకారంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం సోమవారం రోజు గంగ్వార్, క్యాద్గిర,జీవన్గి, పర్శనాయక్ తాండ, తౌర్య నాయక్ తండాలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ బ్రిటీష్ వారు 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించి వెళ్లిపోయిన తర్వాత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించడం జరిగింది, భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహనుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తామని అనడం ఎంత వరకు న్యాయమని, అందువల్లనే రాహుల్ గాంధీ ఆదేశాల ప్రకారంగా తెలంగాణలో ప్రతి గ్రామంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్, అంటూ గ్రామాలలో ప్రజలు అవగాహన కల్పిస్తూ అంబేద్కర్ విగ్రహాల దగ్గర రాజ్యాంగం ప్రతిజ్ఞ చేయడం జరుగుతుంది. అధికార హోంతో రాజ్యాంగాన్ని కేంద్రం మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని అన్నారు. అధికారము ఎప్పటికీ శాశ్వతం కాదు ప్రజలు త్వరలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మనమందరం పరిరక్షించకపోతే మన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు ,వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్,రాము నాయక్, అనిల్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాములు, నర్సిరెడ్డి,డాక్టర్ ఆర్.ఎం.పి చంద్రశేఖర్, సంగారెడ్డి, అనంతప్ప బాలకృష్ణ వెంకటప్ప నరసింహులు , లక్ష్మయ్య, శంకర్ షావుకారి, కాజ మియా, నాగయ్య బసంతప్ప, సురేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు అడుగులు

- అంబేద్కర్ కు నివాళులర్పించిన మఖ్తల్ ఎమ్మెల్యే డా.శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజా ప్రభుత్వ విధానమని మఖ్తల్ ఎమ్మెల్యే డా.శ్రీహరి పేర్కొన్నారు. అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో 167వ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రచించారని కొనియాడారు. రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచిన డా.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం, మన అందరికీ



ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతమన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడి 134వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్,బోయ రవికుమార్, బి.గణేష్ కుమార్,శంషుద్దీన్,పసుల రంజిత్ రెడ్డి, గాయత్రి అనిల్ కుమార్, కట్ట వెంకటేష్, వెంకటేష్ టీవీ9,కావలి తాయప్ప, మల్లెపల్లి రవి,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ,ఆర్థిక సమానత్వం సాధించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి..

- రాయికోడ్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి.

**నర్వ, ఏప్రిల్ 14,ప్రజాజ్యోతి::** కుల,మత,జాతులకతీతంగా కలిసిమెలిసి జీవిస్తూ, మూఢవిశ్వాసాలను పారద్రోలి, శాస్త్రీయ వైఖరులను అవలంబిస్తూ సామాజిక,ఆర్థిక రాజకీయ సమానత్వం సాధించడమే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అని ఉపాధ్యాయులు మల్లన్ కోడ్ మల్లేష్ అన్నారు.సామాజిక అసమానతలను రూపుమాపడమే లక్ష్యంగా,అణగారిన వర్గాల హక్కుల కోసం,స్త్రీ పురుష సమానత్వం కోసం , కార్మిక, కర్షక, మహిళా సాధికారత కోసం తన జీవిత చరమాంకం వరకు కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. సామాజిక రుగ్మతలు మూడవిశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి నైతిక విలువలతో కూడిన సామాజిక,రాజకీయ,ఆర్థిక సమానత్వంతో కూడిన భారతావనిని నిర్మించాలని ప్రయత్నించిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. విశ్వ మేధావి, భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాలను నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,యువతీ,యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా మల్లన్ కోటి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారా దేశ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తన జీవితకాలంలో ఎన్నో అవమానాలతో, ఆటంకాలతో నిరంతరం పోరాడుతూ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి అత్యున్నత చదువులను అభ్యసించి జాతి గర్వించే స్థాయికి ఎదిగారన్నారు.అంబేద్కర్ జీవితం యావత్ సమాజానికి,



ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ,ఆయన త్యాగాన్ని కీర్తిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా అంబేద్కర్ చిత్రపటాలతో జైభీమ్ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, గ్రామ పెద్దలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కేఎన్ స్వామి, ఖాజా మైనుద్దీన్,మాజీ ఎంపిపి జయ రాములు,నారా వెంకటేష్,అబ్దుల్ ఘని, ఖాజా మియా, తాయప్ప గౌడ్,మన్సూర్ పాషా,హొటల్ ఖాజా, జి అంజి, ఉప్పరి వెంకటయ్య, పుల్లరి రవికుమార్, భీమేష్,గ్రామ ఉపాధ్యాయులు మల్లేష్,రఘువర్మ గౌడ్, అంబేద్కర్ సంఘం సభ్యులు మ్యాతరి గోపాల్,కందుకూరి శ్రీనివాసులు,ఏసేపు,మాజీ వార్డ్ మెంబర్ రాము,పంచాయతీ సెక్రెటరీ రమేష్,యువకులు నర్సన్ గౌడ్, నరసింహా, కురుమూర్తి, కావలి అంజి రమేష్, పరమలేష్,నౌసు నరసింహ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామజిక న్యాయం సాధనే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:** నారాయణపేట జిల్లా దామరిగిద్ద మండలం ముస్తాపేట గ్రామంలో అంబేద్కర్ నూటముప్పై నాల్గవ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆయన జీవిత కాలం అంతా అంటరాని తనంకు వ్యతిరేకంగా సామజిక



న్యాయం సాధన కొరుకు మహిళ సాధికారత రిజర్వేషన్ లు అమలు కు ఎనలేని కృషి చేశారాని అన్నారు. అంబేద్కర్ కోరుకున్న అంటరాని తనం పోవాలని ఆర్థిక సామజిక సమానత్వం రావాలన్న రాజ్యాంగం పటిష్టంగా అమలు జరగాలని అన్నారు. కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్,మాజీ సర్పంచు లాలప్ప,నరేందర్ గౌడ్, లాలప్ప,గోవిందు,మహేందర్,ఎం గోవిందు భీంసేన్ గౌడ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

- కొనసాగుతున్న మట్టి తవ్వకాలు,
- టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి




**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్ ను అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థ మరమ్మత్తులు కొనసాగి స్తున్నామని,5 ఎస్కవేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు నిరంతరం చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలియజేశారు. సోమవారం ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు సలహాలనుఇచ్చారు.ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సహాయక బృందాలు నిర్విరామంగా సేవలందిస్తూ,ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నాయని,సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయనీ, సహాయక సిబ్బంది నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల ఉన్న మట్టిని ఎస్కవేటర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు,సొరంగంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలియజేశారు.సహాయక బృందాల భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య,ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, హైడ్రాధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ వారు



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్14:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎల్ఐసి ఆఫీస్ లో 134 వ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరపడం జరిగింది. డి రంగారావు మాట్లాడుతూ..ఈ భారత దేశంలో ప్రతి వ్యక్తి కూడా స్వేచ్ఛగా జీవిస్తూ బ్రతుకుతూ ఉన్నాడంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినటువంటి నియమ నిబంధనలు బట్టే ఈ భారత రాజ్యాంగం రాయడానికి 200 కంటే ఎక్కువగా పాల్గొన్న వ్యక్తులు ఉన్నారు అయితే అందులో ప్రత్యేకమైనటువంటి జ్ఞాన యోధుడు ఆలోచనకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఆరాజ్యాంగం రాయడానికి దక్కడం చాలా సంతోషంగా ఉంది నేడు ఆయన జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎల్ఐసి మేనేజర్లు మరియు ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డి హెచ్పి పి ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి




**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జి గారు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే అంబేద్కర్ ఆలోచన విధానాలను, ఆశయాలను కొనసాగించగలమని మనువాద పార్టీలకు సపోర్ట్ చేయడం ద్వారా అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధికారం సాధించబడదని కార్మిక రాజ్య స్థాపన జరగదని, కుల మతాల ప్రతిపాదికల అధికారంలోకి రావాలనుకునే వారికి అంబేద్కర్ ఆలోచన విధానాల ద్వారానే చరమగీతం పాడాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బాలమురళీకృష్ణ, బండి శ్రీను,కొత్త రామస్వామి, మారేడు శివశంకర్, బాల పేరు, సత్యం, గోపి చారి, శేఖర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ చేంజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ జయంతి రోజు పూలమాలవేసి సంబరాలు చేయడం కాదు
- అంబేద్కర్ ఆశయాలను అంబేద్కర్ ఆలోచన కలిగి నచ్చినప్పుడే నిజమైనటువంటి సంబరం

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేట పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో పాల్గొన్న లైఫ్ చేంజ్ ఫౌండేషన్ టీం జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలని మరియు అంబేద్కర్ చౌక్ లోని డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుశరాముడు మాట్లాడుతూ.. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భారతీయ రాజకీయ వేత్తగా సామాజిక సంఘ సంస్కర్తగా ఆర్థికవేత్తగా న్యాయవాదిగా మరియు రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఓ గొప్ప మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని తెలియజేసారు ఆయన అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారని,ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు సంబరాలు చేసుకోవడం కాదని ఆయన ఆశయలు సాధించిన రోజే అసలైన సంబరం అని అంబేద్కర్ అంటే ఒక కులానికి సంబంధించిన వాడు



కాదు ఆయన అందరికీ సమానమైన హక్కులు కల్పించారు ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ని గౌరవించాలి.ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ కూడా పని చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుశరాముడు మరియు ప్రేమ్ కుమార్ టీం సభ్యులు శ్యామ్ ప్రభాకర్,ప్రకాశ్,వెంకీ,రాజు, ఉదయ్,చందు కుమార్, మరియు యువకులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## మహనీయునికి ఘనంగా నివాళులు

- జ్ఞానం మానవ జీవితానికి పునాది అని చాటి చెప్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బహీనవర్గాలకు అభ్యున్నతికి పాటుబడిన మహోన్నతుడ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్14:** ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో డా,బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రవల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలియజేసినటువంటి జ్ఞానమైనటువంటి మాట జ్ఞానం మానవజీవితానికి పునాది అని చాటి చెప్పిన భారతదేశ రాజ్యాంగ నిర్మాత సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాలు అనగారిన అనగదొక్కబడుతున్న వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహనీయుని కలలు గన్న ఆశయాల సాధనకై మనమందరం కృషచేద్దాం అని సోమనాద్రి మాట్లాడారు.





భారతరత్న డాక్టర్ BmR అంబేద్కర్ జయంతి సందర్భంగా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ హెడ్, శ్రీ. ధారాసింగ్ నాయక్ కె. హైదరాబాద్‌లోని ఓస్మాన్‌గంజ్‌లోని అనాథ పిల్లలకు బాల్యం చైల్డ్ కేర్ అనాథాశ్రమానికి ఎయిర్-కూలర్లు మరియు మధ్యాహ్న భోజనం అందించింది.
జోనల్ మేనేజర్

## కాంగ్రెస్ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు..!

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంటిలో భోజనం

**నందిగామ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ వార్డులో గాలిగాని ఇస్తారి లబ్ధిదారుని ఇంటిలో సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మద్దూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:** నారాయణపేట జిల్లా మద్దూర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పార్టీ నాయకులు మరియు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ జీవితం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ గురించి వివిధ పార్టీ నాయకులు ప్రసంగించారు. ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన జీవితం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పేదిరిపాడ్ గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ జయంతిని పునస్కరించుకొని గ్రామ ప్రజలు యువకులు అంబేద్కర్ ఫోటోకి పూవులు వేసి నివాళులు అర్పించి జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొహ్మద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహ పాల్గొని వారు మాట్లాడుతూ ఈ దేశ యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కు సామ న్యాయం జరగాలనే సంకల్పంతో తన జీవితాన్ని త్యాగం చేసి అంబేద్కర రాజ్యాంగాన్ని రచించారు. కానీ ప్రస్తుత ఆధునిక సమాజంలో నేటి విద్యార్థులు యువత వినోదం, విలాసాలు, డ్రగ్స్ కు బానిసలుగా మారి మహనీయుల చరిత్రను మరిచిపోతున్నారు. రాజీకీయ పార్టీలు వారిని అసహాయాతను ఆసరా చేసుకొని కుల, మతం విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాయడానికి కుట్ర పన్నుతోంది. అంబేద్కర్ త్యాగాన్ని అన్ని తరగుతుల పాఠ్యాంశాల్లో చేర్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలిని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ బలప్ప,మాజీ వార్డు మెంబర్ వెంకటప్ప, శ్రీను,అజిత్, నర్సింహ, లాలూ,రాజు,గ్రామ యువ కులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం





### అంబేద్కర్ స్ఫూర్తితో గ్రంథాలయాలు,క్రీడల అభివృద్ధికి కృషి

### -మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** అంబేద్కర్ లాంటి మహనీయుల చరిత్ర, వారి రచనలు,సిద్ధాంతాలు,ఆశయాల గురించి తెలిపే గ్రంథాల కోసం ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల చొప్పున నిధులు కేటాయిస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. కొల్లాపూర్ పట్టణం, పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం, చిన్నంబావి మండల కేంద్రంతో పాటు చిన్న దగడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను మంత్ర జూపల్లి స్మరించుకున్నారు. బోధించు, సమీకరించు,పోరాడు సిద్ధాంతాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన గ్రంథాలను అధ్యయనం చేసి,అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని, అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. రూ. 5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 2 కోట్లను గ్రంథాలయాలు,క్రీడల అభివృద్ధికి కె టాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామా నికికి లక్ష రూపాయల చొప్పున గ్రంథాలయాల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి,అదే విధంగా ప్రతీ గ్రామానికి లక్ష రూపాయలు క్రీడల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి కేటాయించనున్నట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ, డా. బీఆర్ అంబేద్కర్,మహాత్మా జ్యోతిబా పూలే,సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు,సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను తెలిపేపుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.



# నేటి యువత అంబేద్కర్ ఆశయల సాధన కొరకు కృషి చేయాలి:ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:** నారాయణపేట జిల్లాలో సోమవారం ఉదయం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ%ొ% భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసై లు నరేష్, రమేష్,పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన హుస్సేన్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్14: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ, జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి శివ, తాలూకా సీనియర్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు రమేష్,గోవర్ధన్,ప్రసాద్,నేతాజీ గౌడ్, బుసిపాగ శ్రీను,రఘు,సుధాకర్ రెడ్డి,వీరేందర్ గౌడ్, భాగ్యశ్రీ ప్రసాద్,రంజిత్ ,చెన్నకేశవులు, నిరంజన్, శేఖర్,సలీం, శివ, సలాం,రాము,చారి తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన నాగర్ కర్నూల్ జర్నలిస్టులు

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి : డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ, జయంతి సందర్భంగా సోమవారం నాగర్ కర్నూల్ జర్నలిస్టు ల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలోని డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ కింది మాధవరెడ్డి,సందు యాదగిరి,మల్లేష్,పి. వెంకటస్వామి,బాదం పరమేశ్వర్, జయన్న పాల్గొన్నారు.



## అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అంబేద్కర్ విగ్రహాలకి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, దళిత హక్కుల పోరాట యోధుడు నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన లెక్కలేనన్నిసేవలను గౌరవించటానికి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత, ఆందోళనలకు అంకితం చేశారని, దేశంలోని ప్రతీ పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డా. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్



రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని, మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అదిముల్ల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడిమెట్ల రమేష్, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, రఘు నాథ్, నరసింహ యాదవ్, హేమంత్, శేఖర్ గజానంద్, మేకల నర్సింగ్ రావు, కృష్ణ వేణి, అనిల్, కట్టా నర్సింగ్ రావు, కలికోట శంకర్, రవి స్టీవెన్సన్, కర్నె నిఖిల్, టింకు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆచరణలో పెట్టాలి

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తే సహించేది లేదు**

**కేంద్ర మాజీ మంత్రి సర్వే, శేరి సతీష్ రెడ్డి**

కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే...ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా ఉండే మనుషుల్లో ఓ మహాత్ముడన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు దేశంలో ఒక వ్యవస్థ పని చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అడ్డగోలుగా



విమర్శించడం సరికాదని, రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి. బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వలపాడు గ్రామ సెక్రెటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్14: జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాలపాడు గ్రామంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అంతులేకుండా అయిపోతుంది.అవినీతి విషయంలో గ్రామ ప్రజలు మండల అధికారి ఎంపిడిఓ కి ఈ విషయం తెలపడంతో చర్యలు తీసుకోకపోగా, ఫీల్డ్ అసిస్టెంట్ గురించి నిలదీయగా ఆ వ్యక్తిని మేము విధుల నుంచి తొలగించాము అని చెప్పడం జరిగింది.అయితే తీసివేసిన వ్యక్తి మళ్ళీ ఎలా పని చేపిస్తాడు అని అడగగా దానికి సరైన సమాధానము ఇవ్వటం లేదు.మండల అధికారి ప్రమేయం లేకుండా ఎవరు కూడా పనిచేయడానికి వీలు లేదు.మండల అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించి,మేము అతనికి లెటర్ కూడా ఇచ్చినాము అని చెప్పడం జరిగింది. మీరు ఇచ్చిన లెటర్ మాకు చూపియండి అని ఎంపీడీవోని అడుగుగా చూపియడం లేదు.అంటే ఇదంతా అధికారుల సహకారంతోనే నడుస్తుంది అని క్లియర్ గా అర్థమవుతుంది అని గ్రామ ప్రజలు తెలియజేశారు.ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్నటువంటి అవినీతికి తావులేకుండా అయిపోతుంది.ఏమిటంటే గ్రామములో చదువుకున్నటువంటి విద్యార్థులు వాళ్ల పేర్లు మీద పనికి వెళ్లకపోయినా కూడా పనికి వెళ్లినట్లు హాజరు వేసుకొని డబ్బులు తీసుకోవడం జరుగుతుంది. అంత మాత్రమే కాకుండా టీచర్ పని చేస్తున్న వ్యక్తి మీద కూడా ఆ వ్యక్తి పేరు నమోదు చేసుకొని ఆ వ్యక్తి ద్వారా డబ్బులు తీసుకోవడం జరుగుతుంది.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** సమాజ స్వాప్నికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.ఎ.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను గుర్తుచేసుకోవాలని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు.హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నందు వారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని డాక్టర్.బి.ఆర్.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నారని,ఎస్సీ వర్గీకరణకై కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని గుర్తుచేసారు..ఈ కార్యక్రమంలో నాయకులు,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీసభ్యులు, నియోజకవర్గం నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మిరియాల పీతం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.ఎ.బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిరియాల పీతం పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను గుర్తుచేసుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఇంచార్జ్ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ జగదీశ్వర్ గౌడ్ బిఆర్ అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరివాడు అంబేద్కర్..!!



**నందిగామ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** విశ్వ వైతాళికుడు విశ్వ గురువు సామాజిక న్యాయ సృష్టి కర్త అసమానత్వ భారతాన్ని సమానత్వ పునాదులపై నిలిపిన మహనీయుడు ఆధునిక భారత నిర్మాత తదిత పీడిత కార్మిక పక్షపాతి భారత రాజ్యాంగ రూపశిల్పి దేశ భావితత్వం కోసం దిశ దిశ నిర్దేశం చేసి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కొంగర మహన్ష్, యజ్ఞ శ్రీ అంబేద్కర్ ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రాపోలు లింగస్వామిని వరించిన ఉగాది పురస్కారం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ కార్యకర్త, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎన్నో అవార్డులు పొంది తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న ఎల్బీనగర్ కు చెందిన రాపోలు లింగస్వామి ఖాతాలోకి మరో అరుదైన పురస్కారం వచ్చి చేరింది. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ( టీజేఎస్ఎస్ ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీజేఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన 48వ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ, టీజేఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు చేతుల మీదుగా రాపోలు లింగస్వామి మానవీయకోణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్టు కేటగిరిలో ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రాపోలు లింగస్వామి కి ఉగాది పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అవినీతి అక్రమాలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన కలం ద్వారా వార్తా కథనాలను రాసి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన జర్నలిస్టు రాపోలు లింగస్వామి అభినందనీయులన్నారు. ఒకవైపు జర్నలిస్టుగా తన వృత్తిని కొనసాగిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారన్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లింగస్వామి మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ, టీజేఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని,ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఒక జర్నలిస్టుగా ఆర్టిఐ కార్యకర్తగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆత్మ సంతృప్తినిచ్చిందన్నారు.



## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా, రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు.అంబేద్కర్ భవన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రరీ ని కార్పొరేటర్ సహచరలుతో కలిసి ప్రారంభించారు. అనంతరం గోపినగర్ అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ ప్రారంభించి స్వయంగా ప్రజలకు వడ్డించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాశిమ్ సర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదాగౌడ్, పద్మరావు, నరసింహ, సత్యనారాయణ, ముసలయ్య, రాజా, రమేష్, దస్తగిర్, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్, సత్యనారాయణ, నర్సింలు, ప్రవీణ్, అబ్రహం, గండయ్య, జగదీశ్, యేసు రజాక్, ఖాజా, బాబ్బన్న, రియాజ్, అజాజ్, వెంకటేష్, రాందాస్, అబ్దుల్ ఘని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో శుభోదయ కాలనీ గార్డెన్ పార్క్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 2 లో గల గార్డెన్ పార్కులో గత ఐదారు నెలలుగా హైమాస్ట్ లైట్ పనిచేయకపోవడంతో గార్డెన్ పార్కు లో అంధకారం అలముకుంది.గార్డెన్ పార్కులోకి సాయంత్రం వేళల్లో సేద తీరేందుకు శుభోదయ కాలనీకి చెందిన వృద్ధులు,తమ చిన్నారులతో సరదాగా గడిపేందుకు పిల్లల తల్లిదండ్రులు వేసవి కాలం కావడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో ఇంటి వద్దనే ఉంటూ సాయంత్రం వేళల్లో గార్డెన్ పార్కులోకి చేరుకొని సరదాగా గడిపి వెళుతుంటారు.ఈ క్రమంలో గార్డెన్ పార్కులో గల హైమస్ట్ లైట్ వెలగకపోవడంతో సాయంత్రం వేళల్లో అంధకారం అలముకుంటుంది.దీంతో కాలనీవాసులు సాయంత్రం వేళల్లో పార్కులోకి వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నారు, అందుకు కారణం కుటుంబ సభ్యులతో కలిసి పార్కుకు వెళితే పాములు తేళ్లు వంటి విష జంతువుల వలన ఏమైనా హాని జరగవచ్చునని వారి భయం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గార్డెన్ పార్కులో గల హైమాస్ట్ లైట్ కు మరమ్మతులు చేయించి గార్డెన్ పార్కును అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని శుభోదయ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నేత అంబేద్కర్

**చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్**

**షాబాద్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి) :** భడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి 134జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని వివిద గ్రామాలలోని అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలలకి పూలమాలలు వేసిన అర్పించిన భీమ్ భరత్ షాబాద్ మండలం మరియు చేవెళ్ళ పట్టణంలో లో పలు గ్రామాలలో మాచన్ పల్లి , షాబాద్ పట్టణ కేంద్రం , పోతుగల్ , నాగర్ గూడ గ్రామాలలో అంబేద్కర్ గారి జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు చెన్నయ్య , షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య ఎంపీటీసీ గణేష్, కేబుల్ రాజు బిక్షపతి విటల్ ,మినాహుద్దీన్ , బర్ల యాదయ్య, సుభాష్ చంద్ర బోస్ , బాకరం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, అత్తర్ భాష ఎంపీటీసీ అశోక్ తోట రామచందర్, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నది అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని దయారు గూడ, బాలానగర్ వై జంక్షన్ లలో గల అంబేద్కర్ విగ్రహాలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, ఎస్ ఐ రామక్రిష్ణ, మేకల రమేష్, సింగూరి పాండు, మేకల సుదర్శన్, సంజీవ రావు, అనిల్ కుమార్, మేఘనాథ్, బచ్చలి హరి, పోతురాజు యాదగిరి, శివ చౌదరి కృష్ణవేణి, జ్యోతి, పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



- బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్
- బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికే ఆదర్శం అని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు ఎంత గొప్పవని కొనియాడారు. దేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అంబేద్కర్ ను గౌరవించిన పార్టీ బిజెపి అని ప్రతిసారి మోసం చేసి అవహేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగానికి కట్టుబడి బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, కుంచం శ్రీనివాస్, మాణిక్య రెడ్డి, అడెట్ల శ్రీనివాస్, వెంకటేష్, జ్ఞానేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, పత్తి సత్యనారాయణ, కృష్ణ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, జై శంకర్, పీసరి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బురాన్ విట్టలయ్య , మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, గోవర్ధన్, కృష్ణమోహన్,అభిలాష్, అభిషేక్ రెడ్డి, నితీష్ రెడ్డి, ప్రకాష్, కృష్ణ రెడ్డి, శ్రీనివాస్, కళ్లెంల మహేందర్, యధయ్య, హర్షిత్, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- మండలంలోని యువత విద్యవంతులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి
- అంబేద్కర్ ఛాయాచిత్రనికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాంత్

**రాయికోడ్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** మండలంలోని జంబ్గి (కె) గ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుమల శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు తిరుమల శ్రీకాంత్ మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఆశాజ్యోతి మొట్టమొదటి భారత న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల రూపు రేఖలు మార్చిన దేవుడు అని, తను జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో అవమానాలను తట్టుకొని సమాజంలో కుల వ్యవస్థను,అంటరానితనాన్ని రూపుమాపి బడుగు బలహీన వర్గాల దేవుడిగా నిలిచారని, ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ లోని మేవ్ కంటోన్మెంట్ లో జన్మించి విద్యతోనే సమాజాన్ని పూర్తిగా మార్చొచ్చు అనే ఉద్దేశంతో ప్రపంచంలోనే ఎక్కువ డిగ్రీలు పొందిన గొప్ప వ్యక్తిగా కీర్తికెక్కిన అంబేద్కర్ మన భారత దేశంలో పుట్టడం



అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు. యువత విద్యావంతులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్, బి.నర్సింలు, సంజీవులు, మొగులయ్య, రాజు, అశోక్,నర్సింలు, గాలప్ప గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన హొప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** హొప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 లో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కేపీహెచ్బీ లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ ఉన్నామన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని పాదాచారులు వాహనదారుల కోసం చల్లటి తాగునీటితోపాటు మజ్జిగ, ఆరంజ్ జ్యూస్ పంపిణీ చేయడం జరుగుతుందని హొప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ చలివేంద్రం మే 31వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చలివేంద్రం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మోహన్ కుమార్, వలవల నాయుడు, తోలేటి బాలాజీ, మెండ వెంకట్, వాసు, శివ చౌదరి, వర్ధనేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది

**బిఅర్ఎస్ పార్టీ నాయకులు సిల్వర్ మనీష్ కుమార్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత బి అర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బిఅర్ఎస్ పార్టీ నాయకులు సిల్వర్ మనీష్ కుమార్ అన్నారు. సోమవారం ఆల్విన్ కాలని డివిజన్ మైనారిటీ అధ్యక్షులు, పాస్టర్ రెవ ఎమ్ రాజు ఆద్వర్యంలో భారత రత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకలను ఆల్విన్ కాలని డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిఅర్ఎస్ పార్టీ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, మనీష్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిల్వర్ మనీష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్లనే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు న్యాయం జరుగుతోందని అన్నారు. అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్కరు ఆచరణలోకి తీసుకోవాలని అన్నారు.

## డాబిఆర్ అంబేద్కర్ యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



**బాలానగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** డాబిఆర్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజం స్థాపనకు దేశంలోని ప్రతీ ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బాలానగర్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. సోమవారం బాలానగర్ శోభనా బస్ స్టాప్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన డాబిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపు నిచ్చారు. ఉన్నత చదువును అభ్యసించి మంచి మార్గంలో యువత నడవాలని కోరారు. దళిత సంక్షేమ సంఘంకు రూ.50 వేల నగదును ఈ సందర్భంగా సభాముఖంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, దళిత నేతలు గజానంద్ శేఖర్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చేవెళ్ల అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి**

**- అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన ఏసిపి కిషన్ గౌడ్**

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** అగ్నిమాపక ప్రమాదాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబైలోని విక్టోరియా డాక్ యార్డులో పోర్ట్ స్టీకెన్ నౌక యందు అగ్ని ప్రమాదం జరిగి 66 అగ్నిమాపక సిబ్బందితోపాటు 231 మంది చనిపోయారు. విధి నిర్వహణలో వారి జీవితాలను పణంగా పెట్టిన ఘటనలో సిబ్బంది జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు అగ్ని ప్రమాదాల నివారణ కోసం బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆస్పత్రి, ఇండస్ట్రీస్, జనసంచారం ఎక్కువ ఉన్న ప్రదేశాలలో అగ్ని ప్రమాద నివారణ చర్యలు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** పాఠశాలలకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చల్లటి నీరు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర టెంట్ హౌస్, లక్ష్మి సాయి ఈవెంట్స్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ యాదవ్, ప్రకాష్ ఆధ్వర్యంలో బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద మజ్జిగ, చల్లని మంచి నీటి చలివేంద్రాన్ని ఫతేనగర్ కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్, బాలానగర్ ఎస్ఐ రామనారాయణతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేటర్, ఎస్ఐలు మజ్జిగ, మంచినీటిని ప్రజలకు అందించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరిగే ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బంది పడకుండా సేవా సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లి చిన్న పెద్ద చెరువును పట్టించుకోరా?



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలోని సర్వే నెంబర్33లో గల చిన్న పెద్ద చెరువులో హెచ్ఎండిఎ నుంచి వస్తున్న సెవరేజ్ మురుగునీరు కలవడంతో చెరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయని గోపనపల్లి ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ శంకరి రాజు ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు పత్రిక సమావేశం సందర్భంగా మాట్లాడుతూ.. గోపన్ పల్లిలోని చిన్న పెద్ద చెరువులో చేపల పెంపకం చేపట్టి మత్స్య కారులు జీవనోపాధిని పొందుతున్నారని, గత కొంతకాలంగా హెచ్ఎండిఎ సెవరేజ్ మురుగునీటిని నేరుగా చెరువులో వదులుతుండటంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ 25 కింటల్ చేపలు మృత్యు వాత పడ్డాయని పలుమార్లు హెచ్ఎండిఎ, హెచ్ఎండబ్ల్యు ఎస్ బి అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని,తద్వారా చెరువులో చేరుతున్న డ్రైనేజీ వ్యర్థాలతో వేలాదిగా చేపలు చనిపోతున్నాయని వాపోయారు. మత్స్య కారులకు జీవనాధారమైన చేపలు మృతి చెందడం వల్ల మత్స్య కారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సెవరేజ్ మురుగునీరు చెరువులో కలవకుండా పైప్ లైన్ ను ఏర్పాటు చేసి అలుగు ద్వారా బయటకు పంపించే ప్రయత్నం చేయాలని కోరారు.

## ఎల్గోయి గ్రామానికి గ్రంథాలయ సౌకర్యం కల్పించాలని జిల్లా చైర్మన్ కు వినతి పత్రం అందజేత ఝరాసంఘం



**ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ):** మండలంలోని ఎల్గోయి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు గ్రంథాలయ సౌకర్యం కల్పించాలని ఆదివారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యకు గ్రామ నాయకులు, పెద్దలు వినతి పత్రం అందజేశారు. మా గ్రామము జిల్లాలో వెనుకబడిన మారుమూల ప్రాంతం ఎక్కడ చదివే విద్యార్థులందరూ నిరుపేద కుటుంబాల నేపథ్యం నుండి వచ్చిన వారే దూర ప్రాంతానికి వెళ్లి చదువుకోవడానికి గానీ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి గాని సరైన రవాణా సౌకర్యం లేదు. మా గ్రామానికి గ్రంథాలయ సౌకర్యం కల్పిస్తే పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామంలోని యువతకు, చుట్టుపక్కల యువతకు ఎంతో మేలు చేకూరుతుందని కావున దయచేసి గ్రంథాలయం మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ గుండప్ప, మాజీ ఉపసర్పంచ్ వీర్ శెట్టి పాటిల్,నల్లంపల్లి సొసైటీ డైరెక్టర్ రమేష్ పాటిల్, రామప్ప, ఖయ్యూం, బాబు,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీడిత అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి అంటరానితనానికి వ్యతిరేకంగా కుల సమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసి బడుగు బలైన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి ప్రతి ఒక్కరికి సమాన ఆకులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా పరిపాలన కొనసాగించాలని పేదల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు శక్తి అని సమాజంలో జరుగుతున్న కుల అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజరి కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య, సామ రంగారెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శివయ్య, ఉపాధ్యక్షుడు బేకరీ రామచందర్, జంగయ్య గౌడ్ సామ విటల్ రెడ్డి, రామకృష్ణ శ్రీనివాస్ చంద్రయ్య, బక్కయ్య, కరికే సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, ఎదురే రమేష్, రాములు, బుచ్చయ్య, బేగరి శ్రీనివాస్ శ్రీశైలం రమేష్, కృష్ణారెడ్డి, రవి యాదయ్య, ఎదురే మాణిక్యం, కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**- చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్**

**- చేవెళ్లలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం**

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** రక్తదానం ప్రాణదనంతో సమానమని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జినిటిక్ ప్రొడక్ట్స్ చారిటబుల్ అసోసియేషన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువకులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం మహా దానమని అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని తెలిపారు. రక్తహీనతతో చాలామంది బాధపడుతున్నారని ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న వాళ్ళు దేవుళ్లతో సమానం అన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.ం

## స్ఫూర్తిదాయకంగా 'వైశ్య అచీవర్స్ అవార్డ్స్ 2025'...

**బంజారాహిల్స్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి) :** నిజజీవిత? హీరోలు, స్ఫూర్తిదాయక వ్యక్తులు, భవిష్యత్ తరానికి మార్గదర్శకులైన వారిని 'వైశ్య అచీవర్స్ అవార్డ్స్ 2025'తో సత్కరించనున్నట్లు సంస్థ యాజమాన్యం ప్రకటించింది. విభిన్న రంగాల్లో విశేష కృషితో పాటు తమ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న స్ఫూర్తిదాయక వ్యక్తిత్వాలను వైశ్య అచీవర్స్ అవార్డ్స్‌తో గౌరవించనున్నట్లు పేర్కొన్నారు. వైశ్య అచీవర్స్ అవార్డ్స్ విభిన్న రంగాల్లో ఉన్నత స్థాయిని చేరుకోవడమే కాకుండా సమాజహితం కోసం వినూత్న కార్యక్రమాలను చేపడుతున్న వారికి అద్భుత వేదికను అందించనుంది. ఈ అవార్డు పొందిన వ్యక్తులు లేదా సంస్థలు భవిష్యత్తు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం, మార్కెటింగ్, తమను తాము లేదా వారి బ్రాండ్‌ను ఉన్నత స్థాయికి చేరుకునేలా బ్రాండింగ్ చేయడం వంటివి అదనపు ప్రయోజనాలను పొందుతారని అవార్డ్స్ కమిటీ వెల్లడించింది. ఇందులో భాగంగా సామాజికంగా అన్ని రంగాలలోని వైశ్య సొసైటీకి సంబంధించిన ప్రత్యేకమైన, ప్రతిష్టాత్మక జ్యూరీ సభ్యులు విజేతలను నిర్ణయిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్య కమ్యూనిటీ సభ్యులు కమిటీ సూచించిన విభాగాల్లో అవార్డ్స్ కోసం నామినేషన్లను దాఖలు చేయవచ్చు. ఈ అవార్డులను మే 27 న ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవార్డులను సామాజికంగా విద్య, వైద్యం, సినిమా, క్రీడలు, వ్యాపారం, టెక్నాలజీ, ఇన్నోవేషన్, సామాజిక సేవ వంటి 18 విభిన్న విభాగాలకు చెందిన అంశాల్లో ప్రధానం చేయనున్నారు. అంతేకాకుండా భవిష్యత్ ఆవిష్కర్తగా ( ఇన్నోవేటర్ ఆఫ్ టుమారో) ప్రత్యేక జ్యూరీ అవార్డును సైతం అందిస్తున్నారు. అవార్డుల విభాగాల్లో భాగంగా.. లెగసీ - లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, లైఫ్ సేవర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్, విశ్వకర్మ అవార్డు - విజనరీ ఇన్ఫ్రా లీడర్ ఆఫ్ ఇయర్, ఇన్నోవేషన్ అవార్డు, మాస్టరీ అవార్డు, టార్చ్ బేరర్ అవార్డు, ట్రైల్‌బ్లేజర్ అవార్డు, ఎన్ ఆర్ ఐ బీకాన్ అవార్డు, యంగ్ స్టార్ ప్రాడిజీ అవార్డు, ఏ ఐ నెక్సస్ అవార్డు, కర్మ యోధ అవార్డు, గురు బ్రహ్మ అవార్డు, చిత్రగుప్త అవార్డు, గ్లోబల్ ఐకాన్ అవార్డు, కథా నాయక్ కథా నాయకి, ఛాంపియన్ అవార్డు, టెక్ అవార్డు,ఎన్ జి ఓ ఇంపాక్ట్ అవార్డులను అందించనున్నారు.

## CSR కింద యాదాద్రి ఆలయానికి రెండు ఎలక్ట్రిక్ వాహనాల విరాళం- SBI చైర్మన్

లక్ష్మీ నరసింహ స్వామికి అంకితం చేయబడిన తెలంగాణలోని ఆధ్యాత్మిక మైలురాయి అయిన యాదగిరిగుట్ట ఆలయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఈరోజు సందర్శించారు. ఈ పర్యటనలో, SBI చైర్మన్ శ్రీ చల్లా శ్రీనివాసులు సెట్టి, బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) చొరవ కింద రెండు ఎలక్ట్రిక్ వాహనాలను విరాళంగా ఇవ్వడం ద్వారా సమాజ సంక్షేమానికి %వాదీ×% నిబద్ధతను ప్రదర్శించారు. ఈ వాహనాలు ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్లు, మహిళలు మరియు వికలాంగులకు సహాయం చేయడానికి ఉద్దేశించబడ్డాయి, ఆలయ ప్రాంగణంలో నావిగేట్ చేసేటప్పుడు వారి సౌలభ్యం మరియు సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. శ్రీ చల్లా శ్రీనివాసులు సెట్టి సమాజంలోని విభిన్న వర్గాల అవసరాలకు తోడ్పాటు అందించడంలో మరియు కలుపుకుపోవడానికి ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అర్థవంతమైన (CSR) కార్యకలాపాల ద్వారా కమ్యూనిటీల శ్రేయస్సుకు దోహదపడటంలో ఎస్‌బిఐ పాత్ర పట్ల ఆయన గర్వపడుతున్నారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రాజేష్ కుమార్ విరాళం యొక్క పర్యావరణ అనుకూల స్వభావాన్ని హైలైట్ చేశారు. ఈ బ్యాటరీతో నడిచే వాహనాలు ఆలయాన్ని సందర్శించే భక్తుల అనుభవాన్ని పెంపొందిస్తూ స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించాలనే ఎస్‌బిఐ దృష్టికి అనుగుణంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి



(EO), A. భాస్కరరావు, SBI వారి ఆలోచనాత్మకంగా సహకరించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సందర్శకులపై, ప్రత్యేకించి అదనపు మద్దతు అవసరమయ్యే వారిపై ఈ వాహనాలు సానుకూల ప్రభావాన్ని చూపుతాయని ఆయన అంగీకరించారు. ఈ చొరవ సామాజిక బాధ్యత పట్ల SBI యొక్క అంకితభావాన్ని మరియు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. స్థిరమైన పరిష్కారాలతో ఆధ్యాత్మిక సైట్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా సంప్రదాయాన్ని ఆధునికతతో కలపడానికి బ్యాంక్ ప్రయత్నాలను కూడా ఇది నొక్కి చెబుతుంది.

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రవి కుమార్ యాదవ్ చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..మియాపూర్ డివి జన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆద్వర్యంలో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్, మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు,మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్,జాజి



రావు,రాము ,వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్,సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్,కుమారస్వామి, అభిరామ్,(పభాకర్,లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్,బి.సురేష్ కుమార్,ఎం.ఎల్లప్ప,జి.రాజు, జి.హనుమంతు,శేఖర్ దాసు,బేడ బుడగ జంగం జన సంఘం నాయకులు కప్పరి జంగయ్య,కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు,డొక్కా మొగిలయ్య,పస్తం సారయ్య,ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు,కొండపల్లి సమ్మయ్య,పత్తి వెంకటేష్,కళ్లెం భాస్కర్,కళ్లెం యాదగిరి,పత్తి రవి,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి,చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిక్సూచి

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి అని సిపిఎ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశానికి దశ దిశా దిక్సూచి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. బాబాసాహెబ్ అడుగుజాడల్లో యావత్ దేశ ప్రజలంతా నడవాలని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, పెంటయ్య, లలిత, మీనాక్షి రమాదేవి యాదయ్య స్వరూప తదితరులు పాల్గొన్నారు.





## నర్మెట లోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నంగునూరు (ప్రజా జ్యోతి)** నర్మెట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి డిజె తో ఊరు మొత్తం ర్యాలీ నీ తీశారు. ఊరు మొత్తం జై భీమ్ నినాదల తో మారు మోగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ అణగారిన కులాలను సమాజంలో సమానంగా ఈరోజు ఉన్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని కులాలు, మతాలు భారతదేశంలోని ఉన్నాయి. ఈ దేశ సంపదను అన్ని కులాల వారు భారతదేశ ప్రతి పౌరుడు సమానంగా అనుభవించాలంటే భారత రాజ్యాంగం ఉండవలసిందే అన్నారు. భారత రాజ్యాంగం ఉన్నంతకాలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను మర్చిపోమని చెప్పారు. భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా ఏదో ఒక లబ్ధిని పొందుతున్నావారే కానీ భారత రాజ్యాంగం కొన్ని కులాలకే రాశారు. అనుకోవడం వారి మూర?త్వమే అన్నారు. భారత రాజ్యాంగని రక్షించుకోవడమే ప్రతి పౌరుడి లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పూర్ర రాజు, ప్రధాన కార్యదర్శి మాంకల రాజు, కార్యదర్శి లింగంపల్లి రాజు, కోశాధికారి గంధ మల్ల చిరంజీవి,గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి, శనిగరం బాబు ముత్యాల యాదగిరి, గంధ మల్ల సాగర్ పాత కమిటీ సభ్యులు, బాబు జగ్జీవన్ రావు కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది, అంబేద్కర్ సంఘం సభ్యులు కాలనీవాసులు, మహిళలు బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి, పార్టీల అధ్యక్షులు, నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## రాజ్యాధికారమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

**రాయపోల్ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** దళిత బహుజనుల రాజ్యాధికారమే బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని బహుజనులంతా ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని అంబేద్కర్ సంఘం నేతలు పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు కృషి చేయలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకతాటిపై వచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓటు హక్కుతో కోటలు కూల్చవచ్చని ఓటును నోటుకు అమ్ముకోవద్దని అవగాహన కల్పించారు. ముఖ్యంగా బహుజన యువత మేలుకొని బాబాసాహెబ్ కలలుగన్న రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు పెయింటర్ రవి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుర నరసింహులు అంబేద్కర్ సంఘం నాయకులు ప్రకాష్ చంద్రం యాదగిరి తుడుం స్వామి ప్రశాంత్ వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### మెదక్ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాసన్నగారి బాల్ రాం

### ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి



**అల్లాదుర్గం ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి )** అల్లాదుర్గం మండలం లోని అన్ని గ్రామాలల్లో అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహనికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుడని మెదక్ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాసన్న గారి బాల్ రాం అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేడ్కర్ గారు, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని,ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు బాలకిషన్, సూర్యకుమార్ రమేష్, దుర్గయ్య తదితరులున్నారు.

# అంబేద్కర్ ఆభయ హస్తం పథకం వెంటనే అమలు చేయలి

### సిఎం రేవంత్ రెడ్డికి డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ విన్నపం



**రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** ఎన్నికలలో హామి ఇచ్చి నట్లు అంబేద్కర్ ఆభయ హస్తం 12 లక్షల ఆర్థిక సహాయ పథకం అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వినతిపత్రం సమర్పించారు. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని సోమవారంనాడు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సచివాలయ లో ప్రజా సంఘాలు, పలు సంస్థల ప్రతినిధుల తో సిఎం ప్రజావాణి, ప్రజా సమాచార్ పోర్టల్, గిగ్,ప్లాట్ ఫామ్ వర్కర్స్ ముసాయిదా చట్టం పై సమావేశం జరిగింది. ఈసందర్భంగా డిబిఎఫ్ నేత పి.శంకర్ అయిదు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. దళితుల సమగ్ర అభివృద్ధి కి ప్రణాళికలు రూపొందించాలని,అంబేద్కర్ ఆభయ హస్తం పథకం ప్రవేశ పెట్టాలని,దళితులను చిరు వ్యాపారులుగా,పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను ఖర్చు చేయాలని,ఎస్సీ, ఎస్టీ ల పై దాడులను ఆరికట్టాలని,ఇందిర క్రాంతి పథకం లో పని చేస్తున్న మార్కెటింగ్ ఎస్.అర్.పిలను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించినట్లు శంకర్ తెలిపారు.ప్రజా అనుకూల చట్టాలను అమలు చెసి డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయాన్ని అందించాలని కోరారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి ఒక జాతికి పరిమితమైన వ్యక్తి కాదని అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కులమత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పుట్ట కరుణాకర్, బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో డా.బీఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది.ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని, నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కల్పించారు.ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఓకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ దళిత బహుజన సంఘాల నాయకులు గౌరీగారి పరశురాములు, రాములు, స్వామి, సతీష్, రజనీకాంత్ బాలకృష్ణ లింగం నవీన్ ప్రశాంత్ శేఖర్ ఎల్లయ్య వెంకట్ గౌడ్ నీల స్వామి వెంకట్ గౌడ్ టెంకంపేట నర్సింలు మల్లేశం నందు మధు విష్ణు వంశీ సాయికుమార్ పాల్గొన్నారు.

# రైతులకు సువర్ణావకాశం భూభారతీ చట్టం



**జగదేవపూర్. ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** తీగుల్ గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ భారతీ చట్టాన్ని అమలు పరిచే సందేశాన్ని ప్రారంభించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి మంత్రులకు అధికారులకు ఇంత మంచి చట్టాన్ని అమలు పరచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తీగుల్ గ్రామ రైతుల పక్షాన గజ్వేల్ నియోజకవర్గ రైతుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు తెలియజేశారు ధరణి చట్టం వల్ల ఎందరో నిరుపేద రైతులు నష్ట పోయారు అని దాన్ని రద్దు పరుచుతూ భూభారతి చట్టాన్ని తేవాడన్ని సంబురంగా భావిస్తున్నాము అని తెలియజేశారు ధరణి చట్టం ఫామ్ హౌస్ దొరలకు మాత్రమే మంచి చేసింది అని కేవలం %ఎషేతీ% కుటుంబానికి, వారి వారి అనుయాయులకు మంచి చేసుకోని రైతుల పాలిట దుర్మార్గంగా %ఎషేతీ% పాలన చేశాడని దుయ్యబట్టారు ఈ వీడియో కాన్ఫరెన్స్ మిటింగ్లో మండల వ్యవసాయ అధికారి వంత్ రావు తీగుల్ క్లస్టర్ వ్యవసాయ అధికారులు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఫహత్ రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయ సాధకుడికి ఘన నివాళి

### శ్రీరాములపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోహెడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** శ్రీరాములపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సామాజిక న్యాయ సాధనలో అంబేద్కర్ ప్రాధాన్యతను గుర్తిస్తూ, గ్రామస్థులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నాయకులు మాట్లాడుతూ , వీధి దీపాల కింద చదివిన అంబేద్కర్, ప్రపంచం లోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి భారత దేశానికి గర్వ కారణంగా నిలిచారు. కుల, మతాలకు అతీతంగా సమాజంలోని ప్రతి వర్గానికి సమానత్వం కల్పించాలన్న అతని లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. అలుపెరుగని పోరాటం, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించిన అంబేద్కర్ ఆశయాలను నేటి తరాలు గుర్తించి, ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత, యువతులు, విద్యావంతులు, అంబేద్కర్ అభిమానులు, వివిధ కులాల సంఘాల నాయకులు, మేధావులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### వరికోల్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వాహన

**కోహెడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** కోహెడ మండలంలోని వరికోల్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ పూలమాలలు సమర్పించారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ జీవితం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిపై సంఘ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి ఒక జాతికి పరిమితమైన వ్యక్తి కాదని అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కులమత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పుట్ట కరుణాకర్, బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో డా.బీఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని, నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు. దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ



కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ దళిత బహుజన సంఘాల నాయకులు గౌరీగారి పరశురాములు, రాములు, స్వామి, సతీష్, రజనీకాంత్ బాలకృష్ణ లింగం నవీన్ ప్రశాంత్ శేఖర్ ఎల్లయ్య వెంకట్ గౌడ్ నీల స్వామి వెంకట్ గౌడ్ టెంకంపేట నర్సింలు మల్లేశం నందు మధు విష్ణు రవి బండ్ల స్వామి చంద్రం యాదగిరి వంశీ సాయికుమార్ రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు కొనుగోలు కేంద్రాలనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

**-రాయపోల్ ఏపిఎం ఆస కిషన్.**

**రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** రైతులు వారు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని ఏపీఎం ఆస కిషన్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం మంతూర్,రాయపోల్, రామారం, గొల్లపల్లి, టెంకంపేటతో పాటు పలు గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. మండల పరిధిలో మొత్తం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం యాసంగి కాలంలో పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నదాతలు అధైర్యపడవద్దన్నారు. రైతులు పంటను కోసిన వెంటనే తమ పొలాల వద్దనే ఆరాపెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.



అధికారులు ధాన్యం తూకం వేసేటప్పుడు ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలి అధికంగా తూకం వేసినట్లు తమ దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320/- బి గ్రేడ్ వరి ధాన్యానికి 2300/- రూపాయల మద్దతు ధరను కేటాయించి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు అధైర్యపడవద్దు పండించిన పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజేశ్వరరావు, కిష్టయ్య, ప్రవీణ్, రవీందర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, రైతులు,హమాలీ కార్మికులు

# మహనీయుల చరిత్రను చదవాలి

**సంగారెడ్డి , ఏప్రిల్ 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆయన చిత్ర పటానికి, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడారు ... ప్రతి ఒక్కరూ మహనీయుల చరిత్ర చదవాలని, మహనీయుల చరిత్ర వల్ల జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు. మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. అన్ని వర్గాల లో సామాజిక రుగ్మతలను రూపుమాపడాన్నారు. సామాజిక వివక్ష లేని సమాజమే నిర్మించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా బిఆర్ అంబేద్కర్ అంటే ఎనలేని గుర్తింపు ఉందని ఆయన చేసిన సేవలు ఆయన పోరాటాల వల్ల అనేక అంతరాలు తొలగి పోయాయన్నారు.